TELTEL/2023/88710

# తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telanganamuchatlu.in




వరంగల్ సంపుటి : 2 సంచిక : 47 బుధవారం 13 - 11 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

# కలెక్టర్‌పై దాడి వెనుక ఎవరున్నారో తేలుస్తాం

- లగచర్లలో సభాస్థలి వద్దకు రైతులు రాకుండా అడ్డుకున్నారన్న మంత్రి
- రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ చూశారన్న మంత్రి
- దాడికి కుట్రదారులెవరో విచారణ చేస్తామన్న శ్రీధర్ బాబు



హైదరాబాద్/ నవంబర్12 :

వికారాబాద్ జిల్లా కలెక్టర్ మీద దాడి ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. పథకం ప్రకారమే కొంతమంది రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని ఆరోపించారు. ఈరోజు ఆయన లగచర్ల ఘటనపై మీడియాతో మాట్లాడుతూ... రైతులను సభాస్థలికి రాకుండా కొంతమంది అడ్డగించారన్నారు. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లే ప్రయత్నం చేశారని, కానీ దాడి జరిగిందన్నారు.

2 లో

# దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలి

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు

హైదరాబాద్/ నవంబర్12 :



కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతి బింబంగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

2 లో

# ఆ విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ఇదివరకే హెచ్చరించా..

- ఫార్మా సిటీపై పట్టింపులకు, పంతాలకు పోవద్దని సీఎంకు ఇదివరకే చెప్పానన్న అరుణ..
- ప్రాణాలు పోయినా సరే ఫార్మా సిటీని అడ్డుకుంటామని రైతుల చెబుతున్నారని వ్యాఖ్య..
- ఎంత ప్యాకేజీ ఇచ్చినా భూములిచ్చేందుకు వారు ససేమిరా అంటున్నట్లు వెల్లడి..

హైదరాబాద్/ నవంబర్12 :

ఫార్మా సిటీకి సంబంధించి పట్టా భూముల జోలికి వెళ్లొద్దని తాను గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించానని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. వికారాబాద్ కలెక్టర్

2 లో



# రేవంత్ రెడ్డి చేసిన పాపం శాపంగా మారొద్దని రాజన్నను దర్శించుకున్నా

- పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తానని దేవుళ్ల మీద ఒట్టేసి మాట తప్పారని ఆగ్రహం
- పాలకుడు పాపం చేస్తే అరిష్టమనే... తాను మొక్కు చెల్లించానన్న హరీశ్ రావు
- కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదన్న హరీశ్ రావు

హైదరాబాద్/ నవంబర్12 :

సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపంగా మారవద్దని తాను వేములవాడ రాజన్నకు మొక్కు చెల్లించుకున్నానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అలాగే, సీఎంకు జ్ఞానోదయం కలిగేలా చూడాలని రాజన్నను వేడుకున్నట్లు తెలిపారు. ఆయన ఈ రోజు వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పంద్రాగస్ట్ లోగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానని దేవుళ్ల మీద ఒట్టేసిన రేవంత్ ఆ తర్వాత మాట తప్పారని మండి పడ్డారు.



2 లో



# ఒకసారి తెలంగాణ వచ్చి చూడండి..

## ఎమ్మెల్యేలను గొర్రెల్లా కొంటున్నారని ఖర్గే చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్/ నవంబర్12 :

అణిచివేసేందుకు, ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ప్రధాని మోదీ ఎమ్మెల్యేలను గొర్రెలు కొన్నట్లు కొంటున్నారని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఖర్గే ఒకసారి తెలంగాణ వచ్చి చూస్తే.. ఇక్కడ గొర్రెల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూసి ఆశ్చర్యపోతారని విమర్శించారు. అతి పెద్ద గొర్రెల కొనుగోలుదారుడిని అందించినందుకు కాంగ్రెస్‌కు కృతజ్ఞతలు అంటూ వ్యంగ్యంగా చెప్పారు.

బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకున్నారని కేటీఆర్ అన్నారు. వాళ్లలో కొందర్ని కొనుగోలు చేశారని.. మరికొందరిని బెదిరించారని తెలిపారు. కానీ అలా

2 లో

# వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

- సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో వర్రా రవీంద్రారెడ్డి అరెస్ట్
- 14 రోజుల రిమాండ్ విధించిన న్యాయమూర్తి
- వైసీసీ సోషల్ మీడియా గుట్టు బయటపెట్టిన వర్రా!
- ఆ ముగ్గురే కీలకమని రిమాండ్ రిపోర్టులో వెల్లడి



హైదరాబాద్/ నవంబర్12 :

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనితలపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెల్లడయ్యాయి.

వైసీపీ సోషల్ మీడియాలో సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డి, సుమా రెడ్డి కీలకమైన వ్యక్తులు అని వర్రా వెల్లడించాడు. మొదట్లో వైసీపీ సోషల్ మీడియా

2 లో

# ఫిరాయింపుల కేసుపై హైకోర్టులో ముగిసిన విచారణ... తీర్పు రిజర్వ్

- సింగిల్ బెంచ్ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లిన అసెంబ్లీ కార్యదర్శి
- అప్పీల్ చేసే అర్హత లేదన్న బీఆర్ఎస్ తరపు న్యాయవాది
- వాదనలు ఈరోజుతో ముగిసినట్లు వెల్లడించిన సీజే ధర్మాసనం



హైదరాబాద్/ నవంబర్12 :

తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుపై హైకోర్టులో విచారణ ముగిసింది. ఈ కేసులో తీర్పును హైకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై సింగిల్ బెంచ్ తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు. అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరువైపుల వాదనలు విన్న సీజే ధర్మాసనం

2 లో

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక
బుధవారం 13-11-2024



## కలెక్టర్‌పై దాడి వెనుక ఎవరున్నారో తేలుస్తాం

(మొదటి పేజీ తరువాయి

పథకం ప్రకారం కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సోమవారం జరిగిన ఘటనపై మంత్రి మీడియాతో మాట్లాడారు. "రైతులను సభాస్థలికి రాకుండా అడ్డగించారు. రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ ప్రయత్నించారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరో విచారణ చేస్తాం. ఉన్నతాధికారులను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై విచారణ జరిపిస్తాం. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే ఉపేక్షించం. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించం.

అధికారం రాలేదనే ఆక్రోశంతో భారాస కుట్రలు చేస్తోంది. ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని చేపట్టినా అడ్డుకునేందుకు యత్నిస్తోంది. పరిశ్రమలు ఏర్పాటు చేస్తుంటే అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అభిప్రాయాలు, సూచనలు తెలియజేశాం. గతంలో భారాస విధానాలు నచ్చకపోతే న్యాయ పోరాటం చేశాం. మేం ఎప్పుడూ ఇలాంటి ఘటనలకు పాల్పడలేదు. పరిశ్రమల విషయంలో కాంగ్రెస్ ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు. ఉన్నతాధికారులపై దాడిలో ఎవరి కుట్ర ఉందో తేలుస్తాం. రాష్ట్ర అభివృద్ధికి ఎవరు అడ్డుపడుతున్నారో తేలుస్తాం" అని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## ఆ విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ఇదివరకే హెచ్చరించా..

మీద దాడి ఘటనపై ఆమె స్పందించారు. ఈ మేరకు వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఫార్మా సిటీపై పంతాలకు, పట్టింపులకు వెళ్లవద్దని సీఎంకు గతంలోనే సూచించినట్లు చెప్పారు. ఫార్మా సిటీ తనకు వద్దని రైతులు గతంలోనే ధర్నా చేశారన్నారు. ఆ ధర్నాకు తాను మద్దతుగా వెళ్లినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారన్నారు. ప్రాణాలు పోయినా సరే ఫార్మా సిటీని అడ్డుకుంటామని రైతులు చెప్పారన్నారు. ప్రభుత్వ భూముల్లో ఏవైనా పరిశ్రమలు పెట్టుకోవాలని రైతులు స్పష్టం చేశారని తెలిపారు. తమ భూములు కోల్పోతే జీవనాధారం కోల్పోతామని వారు ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. ప్యాకేజీ ఎంత ఇచ్చినా భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారన్నారు.

## దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలి

హైదరాబాద్: కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలని, యువత ఈ దిశగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఏక్ భారత్ శ్రేష్ట్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకం చేసే కృషి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రీయ ఏక్తా పర్వ్ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

ఎంపీ ఈటల రాజేందర్‌మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్ర్యం అనంతరం కూడా దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. దేశంలోని 25 రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే కళలు, ఆచార వ్యహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయా రాష్ట్రాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, హైదరాబాద్ రీజన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సహాయ కమిషనర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

కన్వీనర్ వివేక్ రెడ్డి సూచనలతో పోస్టులు పెట్టామని, ఆ తర్వాత సజ్జల భార్గవరెడ్డి బాధ్యతలు అందుకున్నాక మరింతగా విజృంభించామని చెప్పాడు. వైసీపీకి వ్యతిరేకంగా టీవీ చానళ్లలో మాట్లాడే వాళ్లని తాము టార్గెట్ చేశామని... నేతలు వారి కుటుంబ సభ్యులపై పోస్టులు పెట్టామని వివరించాడు. గతేడాది సెప్టెంబరులో పవన్ కల్యాణ్, వారి పిల్లలపై పోస్టులు పెట్టినట్టు వర్రా అంగీకరించాడు. అయితే, ఆ పోస్టులు తొలగించాలని వెంకటాద్రి అనే వ్యక్తి వచ్చాడని, రూ.2 లక్షలు ఇస్తే ఆ పోస్టులు తొలగిస్తానని అతడిని డిమాండ్ చేసినట్టు తెలిపాడు.

2020 నుంచి ఐప్యాక్ టీమ్ ద్వారా కంటెంట్ వచ్చేదని, తాము ఫేస్ బుక్ లో పోస్టు చేసేవాళ్లమని తెలిపాడు. జగనే కావాలి, జగనన్న రావాలి యాప్ లోనూ పోస్టు చేసేవాళ్లమని పేర్కొన్నాడు.

జడ్జిలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టాలని సజ్జల భార్గవరెడ్డి ఒత్తిడి తెచ్చాడని వర్రా పేర్కొన్నాడు. గత ఏడాది నుంచి నా ఫేస్ బుక్ ఐడీతో భార్గవరెడ్డి పోస్టులు పెడుతున్నాడు అని వర్రా వెల్లడించాడు.

వైఎస్ షర్మిల, విజయమ్మ, సునీతలపై అభ్యంతరకర పోస్టులు పెట్టాలని అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి తమకు సూచించడంతో పాటు, కంటెంట్ కూడా ఇచ్చేవాడని తెలిపాడు. ఆ పోస్టులు ఏ విధంగా ఉండాలన్నది అవినాశ్ రెడ్డి, రాఘవరెడ్డి చర్చించుకునేవాళ్లని వెల్లడించాడు.

సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో అరెస్టయిన వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు కోర్టులో హాజరుపర్చగా... న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడం తెలిసిందే.

## ఫిరాయింపుల కేసుపై హైకోర్టులో ముగిసిన విచారణ... తీర్పు రిజర్వ్

తీర్పును రిజర్వ్ చేసింది.

బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని వాదనలు వినిపించారు. ఈ పిటిషన్ విచారణకు అర్హత లేనిదని హైకోర్టుకు తెలిపారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సిందేనన్నారు. ఇరువైపుల వాదనలు విన్న సీజే ధర్మాసనం... విచారణ ముగిసిందని తెలిపింది.

కాగా, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకోవాలన్న హైకోర్టు బెంచ్ తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే హైకోర్టు జోక్యం తగదని అప్పీల్ చేశారు.

## రేవంత్ రెడ్డి చేసిన పాపం శాపంగా మారొద్దని రాజన్నను దర్శించుకున్నా

వేములవాడ రాజన్నను ప్రజలు ఎంతో భక్తితో కొలుస్తారని, అలాంటి స్వామివారి మీద ఒట్టేసి రేవంత్ మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకుడు పాపం చేస్తే అది రాష్ట్రానికి అరిష్టమవుతుందని, ప్రజలకు శాపంగా మారుతుందని... అందుకే తాను స్వామివారిని దర్శించుకొని మొక్కు చెల్లించుకున్నానన్నారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రేవంత్ మాట తప్పారని... ఆయనకు భక్తి లేదనే అనుమానం కలుగుతోందన్నారు.

పంటకు మద్దతు ధర లేక, అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. పంటను దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వడ్లకు బోనస్ ఇచ్చామని మహారాష్ట్రలో కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. కానీ రైతుబంధు, రైతు భరోసా... ఇలా అన్నీ ఎగ్గొట్టారన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అన్నీ అటకెక్కాయన్నారు. రాష్ట్రంలో పాక్షిక రుణమాఫీ జరిగిందన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి తక్షణమే దేవుడి వద్ద లెంపలు వేసుకోవాలన్నారు.

కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు... తెలంగాణ రాష్ట్రం లేదు... కాబట్టి ఆయన గురించి మాట్లాడే నైతిక అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు. కాంగ్రెస్ 11 నెలల పాలనలో ప్రజలు ఏం కోల్పోయారో చెప్పడానికి తాము సిద్ధమని... ప్రజలు ఏం పొందారో మీరు చెప్పగలరా? అని సవాల్ చేశారు. అప్పుల నుంచి ప్రజలు, రైతుల సమస్యల వరకు అన్నింటి పైనా చర్చించుదామన్నారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని గుర్తు చేశారు.

కానీ కాంగ్రెస్ పాలనలో పోలీసులే... పోలీసు కుటుంబాలను కొట్టేలా చేశారని మండిపడ్డారు. అశోక్ నగర్‌లో నిరుద్యోగ యువత వీపులు పగిలేలా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ ప్రజలు ప్రశాంతతను కోల్పోయారని వ్యాఖ్యానించారు.

తెలంగాణ నెంబర్ వన్ స్థానం కోల్పోయిందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉంటే రేవంత్ పాలనలో మాత్రం ప్రజలు రోడ్ల మీదకు వస్తున్నారని చురక అంటించారు. రేవంత్ రెడ్డి ప్రతీకారం మానుకొని... పాలనపై దృష్టి సారించాలన్నారు. పదేళ్లలో కేసీఆర్ వందేళ్ల అభివృద్ధి చేస్తే... రేవంత్ వందేళ్లు వెనక్కి తీసుకువెళుతున్నారని మండిపడ్డారు.

## ఒకసారి తెలంగాణ వచ్చి చూడండి..

పార్టీ మారిన ఎవరూ కూడా తమ పదవికి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. ఆ 10 మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియని దయనీయ పరిస్థితి ఉందని విమర్శించారు. వారిని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నిలబెట్టి దీనిపై అడగాలని ఖర్గేను డిమాండ్ చేశారు. వాళ్లందరూ కూడా కోర్టులకు, తమ పదవి పోతుందేమోనని గజగజ వణికిపోతున్నారని తెలిపారు.

సోమవారం నాడు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్లిఖార్జున ఖర్గే ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. విపక్షాలను అణిచివేసేందుకు, ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ఎమ్మెల్యే గొర్రెలను కొన్నట్లుగా కొంటున్నారని ఆరోపించారు. నలుగురు వ్యక్తులు ( మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ) నలుగురు కలిసి దేశాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. మోదీ అబద్దాల కోరు అని.. తన వాగ్దానాలను ఎప్పుడూ నెరవేర్చలేదని అన్నారు.

# స్మిత సబర్వాల్ బదిలీ..

హైదరాబాద్/ నవంబర్12 :

తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు చోటు చేసుకున్నాయి. మొత్తం 13 మందికి వేర్వేరు శాఖలు, విభాగాల్లో పోస్టింగులను ఇచ్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. స్మిత సబర్వాల్ సహా సీనియర్ ఐఏఎస్ అధికారులు ఈ జాబితాలో ఉన్నారు.రాష్ట్ర ఆర్థిక కమిషన్ సభ్య కార్యదర్శిగా ఉన్న స్మిత సబర్వాల్.. యువజన వ్యవహారాలు, పర్యాటకం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు బదిలీ అయ్యారు. ఆ శాఖ కార్యదర్శిగా నియమితులు అయ్యారు. ఆర్థిక కమిషన్ సభ్య కార్యదర్శిగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించాల్సి ఉంటుంది. అక్కడ పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్లో ఉన్న ఎన్ శ్రీధర్ రిలీవ్ అయ్యారు.ఎక్సైజ్ కమిషనర్ ఈ శ్రీధర్ బదిలీ అయ్యారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా నియమితులు అయ్యారు. దేవాదాయ శాఖ కమిషనర్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ రెండుచోట్ల ఉన్న బీ వెంకటేశం, జెండగె హనుమంత్ కొండిబా రిలీవ్ అయ్యారు.పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్ మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. అక్కడ ఎఫ్ఏసీగా ఉన్న డాక్టర్ టీకే శ్రీదేవి రిలీవ్ అయ్యారు. గనుల శాఖ కార్యదర్శి కే సురేంద్ర మోహన్.. రవాణా శాఖ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. అక్కడ ఎఫ్ఏసీగా ఉన్న కే ఇళంబర్తి రిలీవ్ అయ్యారు. వెయిటింగ్‌లో ఉన్న చెవ్వూరి హరికిరణ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి డీ కృష్ణ భాస్కర్ ట్రాన్స్‌కో సీఎండీగా బదిలీ అయ్యారు. అలాగే- ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కొనసాగాల్సి ఉంటుందాయనకు.



వెయిటింగ్‌లో ఉన్న జీ సృజన, చిట్టెం లక్ష్మిలకు ప్రభుత్వం పోస్టింగులు ఇచ్చింది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌గా సృజన, ఆయుష్ డైరెక్టర్‌గా చిట్టెం లక్ష్మిలను అపాయింట్ చేసింది. కార్మిక శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య.. ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శిగా బదిలీ అయ్యారు. అక్కడున్న ఎఫ్ఏసీ ఏ దేవసేన రిలీవ్ అయ్యారు.

కార్మిక, ఉపాధి కల్పన శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్‌కు అదే శాఖ కమిషనర్‌గా అదనపు పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించింది. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్.. సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది.

## రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

### - దామోదర రాజనర్సింహా

హైదరాబాద్/ నవంబర్12 :

నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే ముఠా ఆటకట్టించేందుకు తెలంగాణ ఆరోగ్య శాఖ సిద్ధమైంది. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు.

### ఫిర్యాదు చేయొచ్చు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్ఠంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించగలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు.2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

### నిబంధనలు పాటించని వారిపై కొరడా..

మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు.డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లంఘించే హాస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక



# చంద్రబాబు ఆదేశం మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**- తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవనికి కృషి చేయాలి**

**- మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్**

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వనపర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వనపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల భద్రత కోసం రూ.5 లక్షల ప్రమాద భీమా విద్య వైద్యము, ఉపాధి సహాయ సదుపాయాలు పొందవచ్చని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బి రాములు హడహక్ కమిటీ సభ్యులు మాజి జెడ్పీటి సి గొల్ల వెంకటయ్య యాదవ్ సుధాకర్ నాయుడు రాష్ట్ర తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఎండి దస్తగి రి, జిల్లా, మండల , గ్రామ నాయకులు కార్యకర్తలు అందరూ విధిగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని అధిక సంఖ్యలో నమోదు చేయించుకున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవంనకుకృషి చేయాలని నాయకులు కోరారు. పెద్దమందడి మండల మాజీ అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి, జగత్ పల్లి హుస్సేన్, ద్యారపోగు బా లింగం బాలరాజు , కోమరగిరి , కొత్తగొల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 24న కమ్మమహాజన సంఘం వన సమారాధన

**-విజయవంతం చేయాలని నేతల పిలుపు**



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా ఈనెల 24న ఖమ్మంలో వన సమారాధన వన భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమ్మ మహాజన సంఘం నేతలు తెలిపారు. మంగళవారం వెలుగుమట్ల అటవీ పార్క్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రత్యేకంగా వనంలోనే వన భోజనాలు పెట్టాలనే ఆలోచనతో వినూత్నంగా ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల అటవీ ఏరియాలో వన సమారాధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. పార్టీలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమానికి కమ్మ సోదర, సోదరీమణులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# రిసెప్షన్ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండలం మదిగట్ల గ్రామానికి చెందిన బుచ్చిలింగం కుమారుడి రిసెప్షన్ వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు ఉమాశంకర్,ఉమా భవాని లక్ష్మి లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రఘుపతి రెడ్డి,వేణు,శ్రీనివాస్ రెడ్డి,కుమార్ ,అంజి మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జెన్పాక్ట్ కు ఎంపికైన 36 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు







ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: ప్రముఖ అంతర్జాతీయ సంస్థ జెన్పాక్ట్ కు తమ కళాశాల నుండి 36 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ జి. కృష్ణ తెలిపారు. మంగళ వారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్కు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, లేఆఫ్ ల పేరుతో ఉద్యోగస్తులను తొలగిస్తున్న ఈ తరుణంలో కూడా తమ కళాశాల విద్యార్థులు చివరి సంవత్సరం మిగిలి ఉండగానే ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని వారు తెలిపారు. సాధించిన ఉద్యోగాన్ని నిలబెట్టుకొనేలా కృషి చేయాలని వారు విద్యార్థులకు సూచించారు. తెలంగాణా అకాడమీ ఫర్ సిల్క్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు జెన్పాక్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలో 36 మంది విద్యార్థులు తదుపరి రౌండ్కు ఎంపిక అయినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. కంటెంట్ మోడరేటర్ ఉద్యోగానికి గాను తదుపరి ఎంపిక వరంగల్ నిర్వహిస్తారని, చివరి దశలో ప్రతిభ చూపిన వారికి నెలకు 15,000 రూపాయలు అందుతాయని వారు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను వారు అభినందించారు. అర్హత సాధించిన విద్యార్థులను ఉద్దేశిస్తూ తమ కళాశాల నుండి విద్యార్థులు ఉద్యోగాలతో బైటికి వెళ్ళేలా ప్రణాళికలు రచించామని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యతో పాటు ఉద్యోగం అనే ధ్యేయంగా పని చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఖమ్మం జిల్లా రిలేషన్ షిష్ ఆఫీసర్ పి. దినేష్, జెన్పాక్ట్ హెచ్.ఆర్. క్యాంపస్ రిక్రూట్మెంట్ టి. సామ్ సంగ్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓర్సు గురువమ్మ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన గొల్లపూడి మాజీ ఉప సర్పంచ్ ఓర్సు నర్సింహారావు మాతృమూర్తి గురువమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. గురువమ్మ మృతి వార్తను బీఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ఫోన్ ద్వారా నామకు తెలియజేయగా, నామ మృతురాలి కుమారుడితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నామ ఓర్సు నర్సింహారావు, కృష్ణ తో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా గురువమ్మ మృతికి నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# అభయాస్తం ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం టి ఎన్ ఆర్ నాయకులు

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా పెద్దమందడి గ్రామానికి చెందిన కొమ్ము నవీన్( 22) మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త తుడి శ్రీనివాస్ రెడ్డి గారికి తెలుపగా వెంటనే స్పందించి ఈ విషయాన్ని ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా ఎమ్మెల్లె గారు స్పందించి కొమ్ము నవీన్ కుటుంబానికి అభయహస్తం ద్వారా రు.5000/- రూపాయలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి జడ్పిటి, వెంకటస్వామి ,హై స్కూల్ మాజీ చైర్మన్ సూర్య రవి ,మాజీ సర్పంచ్ వెంకటస్వామి ,మాజీ ఎంపీటీసీ, బుచన్న ,పుల్లన్న , టిఎంఆర్ నాయకులు , ఎస్ రాఘవేంద్ర,గట్టు రాజశేఖర్ ,బోయ స్వామి,హనుమంతు ,కృష్ణయ్య,రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాల సమతుల్యం -ఆర్థిక వ్యవస్థకు కొత్త బడ్జెట్

**- జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని**

జగ్గయ్యపేట, **తెలంగాణ ముచ్చట్లు** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై సామినేని ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర పునర్ నిర్మాణం, ఆర్థిక వ్యవస్థకుకొత్త ఊపిరులూదడమనే ద్విముఖ వ్యూహంతో 2024-25 బడ్జెట్‌కు రూపకల్పన చేసిందని . ఏపీని అభివృద్ధి వైపు నడిపించాలన్న అఖిలాంధ్ర ప్రజల ఆశలు నింపే సదాశయంతో పక్కా లెక్కలతో పటిష్టమైన ప్రణాళికలతో 6 కోట్ల ఆంధ్రుల భవిష్యత్ ను బంగారుమయం చేసే సిసలైన కార్యాచరణతో భవిష్యత్తు పై ఆశలు చిగురింపజేస్తూ, జనరంజకంగా బడ్జెట్‌ను తీర్చిదిద్దిందని, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి బడ్జెట్‌లో ఇతోధికంగా నిధులిచ్చిన ప్రభుత్వం వడివడిగా పనులు సాగేందుకు బాటలు పరిచింది. కేంద్రం ఇస్తున్న రూ.15,000ల కోట్ల నిధుల గురించి ప్రస్తావించడం హర్షణీయం.

# మద్దతు ధర చెల్లింపులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించాలి**

**- ప్రైవేటు వ్యాపారులకు నోటీసులు జారీ చేసి లైసెన్స్ రద్దు చేయాలి**

**- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని, పత్తి పంటకు మద్దతు ధర కంటే తక్కువ చెల్లించే చర్యలను సహించేది లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పత్తిని రైతుల వద్ద నుండి మద్దతు ధర కంటే తక్కువగా చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిసి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంటకు లభిస్తున్న ధర మొదలగు వివరాలను కలెక్టర్ రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్కెట్ లో పత్తి పంట తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయరాదని, ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. పత్తి పంట తేమ శాతం పరిశీలించి 12 శాతం వరకు ఉంటే మద్దతు ధర చెల్లించాలని తెలిపారు. తేమ శాతం పరిశీలించకుండా రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పత్తి పంట కొనుగోలు చేయడం దారుణమని, దీనిని అరికట్టేందుకు మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, మద్దతు ధర కంటే తక్కువకు పంట కొనుగోలు చేసేందుకు వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలను పరిశీలించకుండా రైతులను మోసం చేస్తూ కొనుగోలు చేయడాన్ని కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. రైతులకు మద్దతు ధరపై అవగాహన కల్పించాలని, ఒక రెండు రోజులు ఆరబెట్టుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపాలని, లేదా పంట ఇప్పుడే అమ్మాలంటే నిబంధనల ప్రకారం ధర చెల్లించాలని, ఇష్టానుసారం తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ వ్యాపారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డులో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసే ప్రతి పంట ప్రక్రియను మార్కెటింగ్ అధికారులు నిరంతరం పరిశీలించాలని, రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని, తేమ శాతం దానికి అనుగుణంగా ఉండే ధర వివరాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులకు ఆదేశించారు. రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పంట కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని, తేమ శాతం ప్రకారం రైతులకు ధర చెల్లించని పక్షంలో లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మార్కెట్ యార్డులో అవసరమైతే అదనంగా పది మంది సిబ్బందిని తేమ శాతం పరిశీలనకు విధులలో చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

## - కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు
## - ధాన్య కొనుగోలు కేంద్రాల పై మండలాల వారిగా అధికారులతో సమీక్ష చేసిన అదనపు కలెక్టర్లు





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: ధాన్య కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులతో కొనుగోలుకు సంసిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మండల తహసిల్దార్లు, ఎంపిడిఓ లతో ధాన్య కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అదనపు కలెక్టర్లు సమీక్షించారు. మండలాల వారిగా ధాన్య కొనుగోలు కేంద్రాలు, సన్న, దొడ్డ రకాల కొనుగోళ్ళకు ఎన్ని కేంద్రాలు, కేంద్రాలకు సరిపోను స్థల లభ్యత, వసతులు, పరికరాలు అన్ని ఉన్నవి, ధాన్యం కొనుగోలుకు వస్తుందా, సమస్యలు ఉన్నాయా అదనపు కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 288888.78 ఎకరాల్లో వరి సాగుచేయగా, 664444.2 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా ఉన్నట్లు వారు అన్నారు. మొత్తం 324 ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 31008 ఎకరాల్లో వరి కోతలు జరగగా, 25672 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు అదనపు కలెక్టర్లు అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు అందుబాటులో ఉండాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల పై రైతులకు అవగాహన కల్పించాలని, తేమ శాతం, తాల్ సరిచూసుకొని ధాన్యం కేంద్రాలకు తెచ్చే విధంగా చైతన్యపరచాలని తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబోతపై ప్రమాదాలు జరగకుండా, ప్రజల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. యాక్టివిటీ కేంద్రాల మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని అదనపు కలెక్టర్లు అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వల్ల ఉజ్వల భవిష్యత్తు సాధ్యం అని ఆనాడే గుర్తించిన మహనీయుడు మౌలానా ఆజాద్ నుండి స్ఫూర్తిని పొందాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం, **తెలంగాణ ముచ్చట్లు :** సోమవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా నిర్వహించిన మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముందుగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మైనార్టీ సంక్షేమం, జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భారతరత్న దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఎంతో ఆదర్శనీయమైనదని, వారి కలలను సాకారం చేయుటకు కృషి చేయాలన్నారు. దేశానికి మౌలానా ఆజాద్ చేసిన సేవలను గుర్తించి ఆయన జయంతి రోజున కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా మైనార్టీసంక్షేమం, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మౌలానా ఆజాద్ ఆదర్శ ప్రాయుడని భారత దేశ స్వాతంత్ర సమరయోధునిగా అందరి మన్ననలు పొందిన గొప్ప దేశభక్తుడు అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహనీయులతో కలిసి స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. వీరి అసలు పేరు మోహియుద్దిన్అహ్మద్, అబుల్ కలాం బిరుదు కాగా, ఆజాద్ అనేది తన కలం పేరు అని తెలిపారు. దేశ తొలి విద్య శాఖ మంత్రిగా 11 సంవత్సరాల పాటు విద్యా రంగానికి ఎనలేని కృషి చేశారని, విద్యా వికాసం కోసం ఆయన విద్యా మంత్రిగా కొనసాగిన కాలంలో పాఠశాల విద్యను ఎంతో గుణాత్మకంగా మార్పు చేసి వృత్తి విద్యను క్రీడా విద్యను ప్రోత్సహించారని అలాగే విజ్ఞాన విహార యాత్రలను తప్పనిసరిగా ఉండాలని మౌలానా ఆజాద్ సూచించారని తెలిపారు. తన ఉర్దూ రచనలతో స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను చైతన్య వంతులుగా చేశారని, ఉర్దూ పత్రికల సంపాదకునిగా, సాహితీవేత్తగా సామాజిక కార్యకర్తగా సమాజంలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపబడ్డారన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిం మైనార్టీల కోసం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముస్లిం మైనారిటీ సమాజంలోని పిల్లలందరూ మౌలానా ఆజాద్ కలలను




సహకారం చేయుటకు కృషి చేయాలని ముఖ్యంగా విద్య వల్లనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి వారిని మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ మౌలానా ఆజాద్ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చి ఉపాధ్యాయులు, విద్యార్థులకు స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా ఉంటూ జ్ఞాన ప్రసారాన్ని వ్యక్తిత్వ నిర్మాణం కోసం కృషి చేశారన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తున్నదని ముస్లిం మైనార్టీ సమాజం సద్వినియోగం చేసుకోవాలన్నారు. 1888 సం. నవంబర్ 11న పవిత్ర మక్కా నగరంలో తల్లిదండ్రులు అయిన ఆలియా బేగం, ఖైరుద్దీన్ అహ్మద్ లకు మౌలానా అజాద్ జన్మించారని తెలిపారు. అలాగే 1921 సంవత్సరంలో సహాయ నిరాకరణ 1930 సంవత్సరంలో శాసన ఉల్లంఘన, 1942లో క్విట్ ఇండియా ఉద్యమాల్లో ఆజాద్ క్రియాశీలక పాత్ర పోషించినట్లు ఆయన తెలిపారు. పలువురు విద్యార్థులు మౌలానా ఆజాద్ జన్మ విషయాలు, వారు చేసిన సేవలు గురించి తెలియపరిచారు. ఇన్చార్జి జిల్లా మైనార్టీ అధికారి హెచ్.వి.ఎస్ మూర్తి, డిఇఓ కార్యాలయం సహాయ సంచాలకు ఎన్.సత్యనారాయణ, ముస్లిం పెద్దలు మహబూబ్ అలీ ఖాన్, ఎం.డి రియాజుద్దీన్, చెన్నరంగనిపాలెం ఎంపిఎల్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు

## హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయ బృందం




మంత్రాలయం, **తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు విటోబరావుతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు విటోబరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అండర్ 19 ఎస్జీఎఫ్ ఫుట్బాల్ జట్టుకు తమ పాఠశాల విద్యార్థినులు ఎంపిక కావడం జరిగిందని చెప్పారు. పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థినీలు బి. రాధమ్మ, కె. ధనశ్రీ ఈ నెల 7వ తేదీన జిల్లా కేంద్రంలోని కర్నూల్ లోని అవుట్డోర్ స్టేడియంలో జరిగిన అండర్ 19 ఫుట్బాల్ ఎస్జీఎఫ్ కర్నూలు జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. మళ్లీ కర్నూల్ జట్టు తరఫున అక్కడనుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఈ నెల 8,9,10 వ తేదీ ల్లో గుంటూరు జిల్లా సత్తెనపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని తమ పాఠశాలకు గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే విధంగా విద్యార్థీలకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను బసవరాజునరసింహరాజులను ఆయనతో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రాజశేఖర్, అన్వర్ భాష, ఈరన్న, సుల్తానా మేడం, పుష్పలత, ఉమామహేశ్వరి, సంధ్యారాణి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన పి టి సి సభ్యులు ఈరన్నను పరామర్శించిన పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి



మంత్రాలయం, **తెలంగాణ ముచ్చట్లు :** మంత్రాలయం మండలం చెట్నిపల్లి గ్రామానికి చెందిన మాజీ యం పి టి సి సభ్యులు ఈరన్న రోడ్డు ప్రమాదం లో గాయపడి హాస్పిటల్లో చికిత్స పోంది ఇంటికి రావడం తో విషయం తెలుసుకున్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి గారు సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు ఇంటికి వెళ్ళి ఈరన్న ను పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకోని ధైర్యంగా ఉండాలని పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి యల్లారెడ్డి, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి,తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి,తిక్కాస్వామి గౌడ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో పొలాలకు వెళ్లే మట్టి రోడ్లను ఉపాధి హామీ పథకం క్రింద అభివృద్ధి చేయాలి



మహానంది, **తెలంగాణ ముచ్చట్లు :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్లో పిడికి వినతిపత్రం అందజేసిన మహానంది మండలం కన్వీనర్ ఉల్లి మధు యూనిట్ ఇన్చార్జి కాకర్ల శివ మండల నాయకులు గోపవరం శివ మహానంది లక్ష్మీనారాయణ తిమ్మాపురం చెందిన కార్యకర్త నాయకులు. మహానంది మండలంలో పొలాలకు వెళ్లే మట్టి రోడ్లను ఉపాధి హామీ పథకంతో అభివృద్ధి చేయాలని పీడిని కోరారు...

# బ్రహ్మశ్రీ చాగంటికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన పదవి పట్ల హర్షం



భీమవరం, **తెలంగాణ ముచ్చట్లు :** బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన పదవి పట్ల వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వారి అభిమానులు హర్షం తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాన్ని భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించారు. సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ప్రజల్లో శాంతి నైతిక విలువలను పెంపొందిస్తూ ఆధ్యాత్మికతోనే జన చైతన్యమని, పండిత పామరులు సైతం తన ప్రవచనాలతో దశాబ్దాల కాలంగా లక్షలాది మందిని ఆకట్టుకున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు నైతిక విలువల సలహాదారు పదవి ఇవ్వడం గొప్ప విశేషమని పలువురు వక్తలు అన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు TELTEL12273 తెలుగు దిన పత్రిక



## కె వి పి ఎస్ నూతన మండల కార్యదర్శి నాగలదిన్నె నరసింహులు

నందవరం, **తెలంగాణ ముచ్చట్లు :** నందవరం మండల కేంద్రం లో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో కెవిపిఎస్ నందవరం మండల కార్యదర్శిగా నరసింహులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ దేవసహాయం, ఎండి ఆనంద్ బాబు తెలియజేశారు. మంగళవారం నందవరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతోపాటు దళిత వాడల, అన్ని రకాల దళిత వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం కెవిపిఎస్ నూతన మండల కార్యదర్శిగా నాగలదిన్నె నరసింహులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సమావేశంలో కెవిపిఎస్ మండల నాయకులు జయరాజు, దేవరాజు, చిన్న రాజు, స్వామిదాసు, దేవదాసు, బొజ్జన్న, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల ఆర్యవైశ్య సంఘం కార్తీకమాస వన భోజన మహోత్సవం పాల్గొన్న గ్రామ ప్రజలు



ద్వారకతిరుమల, **తెలంగాణ ముచ్చట్లు :** కార్తీకమాసం పర్వదినం సందర్భంగా ద్వారకాతిరుమల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చైర్స్ గేమ్స్ కిడ్స్ రన్నింగ్ గేమ్స్ బెలూన్ గేమ్స్ సుమారు 2000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రస్ట్ చైర్మన్ బొండాడ రామ్మోహన్రావు బోర్డు సభ్యులు ఇమ్మడి వెంకటరత్నం (రత్నాజీ) ఇమ్మడి సదానంద శ్రీనివాసరావు గోల్డ్ షాప్ ఓబిలిశెట్టి గంగరాజు కుమార్ మెడికల్ ఇమ్మడి శ్రీనివాసరావు. ఇమ్మడి నాగేశ్వరరావు. నిర్వహించారు.

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో జోరుగా సభ్యత్వ నమోదు



బ్రహ్మంగారి మఠం, నవంబర్ 12**తెలంగాణ ముచ్చట్లు :** మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సూచనలతో మండల కేంద్రంలోని కక్కయ్య నగర్, జింకల నగర్ గ్రామాల్లో మంగళవారం తెదేపా నాయకుడు పూజ శివ యాదవ్ తెదేపా పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివరించారు.

## రాష్ట్ర బడ్జెట్ లో కడప ఉక్కుకు నిధులు కేటాయించకపోవడంతో విడ్డూరం




కడప, **తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో యువతకు ఉపాధి పరిశ్రమ అయిన కడప ఉక్కు కు నిధులు కేటాయించకపోవడంతో విడ్డూరంగా ఉందని %ఙ్ఖీ×% జిల్లా కార్యదర్శి వీ ర ణా ల . శి వ క ు వ ూ ర్ తెలిపారు.కడపలో జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ యువతకు ఆశాజనకంగా లేదన్నారు.ముఖ్యంగా ఉపాధి పరిశ్రమల స్థాపన ప్రస్తావనే లేదన్నారు.ప్రధానంగా కడప ఉక్కు కు నిధులు కేటాయింపు జరగలేదు అన్నారు.గడిచిన గత ప్రభుత్వం కాలయాపన తోనే కడప ఉక్కును పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసింది అన్నారు.గత ఎన్నికలలో కడప ఉక్కు నిర్మాణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని హామీ ఇచ్చారు అన్నారు.ఇప్పుడు తీరా చూస్తే బడ్జెట్లో కడప ఉక్కు కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు అన్నారు.కనీసం కేంద్ర పై ఒత్తిడి తేవడానికి కేంద్రం నిర్మించాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీ లో తీర్మానం కూడా చేయలేదు అన్నారు.యువత కడప ఉక్కు కోసం ఎదురు చూస్తున్నారు అన్నారు.బడ్జెట్ లో అయిన ఒక క్లారిటీ ఉక్కు పై వస్తుంది అని అనుకుంటే అది కూడా అశగానే మిగిలింది అన్నారు.వలసలు,కరువుతో రాయలసీమ ప్రాంత ప్రజలు,యువత అల్లాడుతున్నారు అన్నారు.వారి ఆవేదన పాలకులకు కనపడలెదా అన్నారు.ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో అయిన కడప ఉల్కుకు నిధులు కేటాయింపు చేయాలని అన్నారు.లేకుంటే రాబోవు రోజులలో కడప ఉక్కు కోసం %ఙ్ఖీ×% గా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి






కడప, **తెలంగాణ ముచ్చట్లు :** 12-11-2024 వ తేదీన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.కే.నాగరాజు గారు తమ ఛాంబర్ నందు ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు ఈనెల 14-11-2024వ తేదీ న ప్రారంభం కానున్న %చీజణ%3.0 సర్వే కార్యక్రమము పై ప్రెస్ మీట్ (విలేకరుల సమావేశము) నిర్వహించడం జరిగినది. %చీజణ%3.0 సర్వేలో భాగంగా %మీనూ(జనూ)ూచీవీ, ూూనూ% ల ద్వారా ప్రతి గృహమునందు నివసిస్తున్న18 సంవత్సరాలు పైబడిన స్త్రీ ,పురుషులకు బీపీ, షుగరు, హిమోగ్లోబిన్, నోరు, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు మరియు 30 సంవత్సరములు పైబడి వివాహమైన స్త్రీలందరికీ గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఏమైనా అనుమానిత కేసులు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు రెఫరెల్ చేయడం జరుగుతుంది. క్యాన్సర్ నుండి రక్షణ పొందాలంటే ముందస్తు పరీక్షల ద్వారానే క్యాన్సర్ పై విజయం సాధిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆహారపు అలవాట్లతోనూ, ప్రస్తుతం వున్నజీవన శైలి విధానం వలన, శారీరక, మానసిక, సామాజిక ఒత్తిడిలతో, రక్తపోటు, షుగరు జబ్బులతో బాధపడుతున్నారు. మధ్య వయస్కులలో చాలామంది సడెన్ గా కార్డియాక్ అరెస్ట్ ద్వారా చనిపోతున్నారు. కాబట్టి జంక్ ఫుడ్ ఆహారపు అలవాట్లు, గుట్కా, పాన్ పరాక్, ఆల్కహాల్,పొగాకు సంబంధించిన చెడు అలవాట్లపై, వ్యాయామంపై ప్రజలకు అవాహన కల్పించాలని తెలియజేశారు. కాబట్టి ప్రజలందరూ ఈ అవకాశంను ఉచితముగా మీ ఇంటి వద్దనే జరిగే పరీక్షల కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. 14-11-2024వ తేదీన %=దీూఖ్రాతీశీస్త్రతీఖుఎఎవ% లో భాగంగా జిల్లాలోని అంగన్వాడి సెంటర్ నందు ఉన్న పిల్లలకు, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని తెలియజేశారు. అందరికీ క్యాన్సర్ పరీక్షలు అనే గోడపత్రాలను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ %ణఅశీ%, డాక్టర్ శశి భూషణం రెడ్డి %ఞామీ%, డాక్టర్ రవి %ఞూూ%, డాక్టర్ రమేష్ %=దీూఖ ఉచీజణ్రాతీశీస్త్రతీఖుఎఎవ శీటటఉఎవతీ%, డాక్టర్ సునీత %ణదీజూ%, డాక్టర్ బాలా ఆంజనేయులు, %ణతీ.చీ=%. వైద్య సేవ కోఆర్డినేటర్, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి %ఞూ%, మనోరమ %ణమీ%, భారతి %ణజుమీ%, కుమారి %ఎ.జు%, నవీన్ %=దీూఖ జూతీశీస్త్రతీఖుఎఎవ మీఖఱుస్త్రవతీ% మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి కలిసిన రజక సంఘం నాయకులు చాటపర్తి పోసి బాబు



ద్వారకాతిరుమల, **తెలంగాణ ముచ్చట్లు :** ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు మరియు రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి గారిని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రజక సంఘం అధ్యక్షులు చాట పర్తి పోసి బాబు మర్యాద పూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ చైర్మన్ గా శ్రీమతి సి సావిత్రి గారికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది.



## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ

### - ప్రజలందరూ సేవా గుణమును అలవర్చుకోవాలి - పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరమ్మ

### - మానవసేవయే మాధవసేవ- నాగేంద్ర కుమార్

నందవరం మండలం,**తెలంగాణ ముచ్చట్లు :** నందవరం మండల పరిధిలో కనకవీడు లో జడ్ పి హెచ్ హైస్కూల్లో ప్రజలందరూ తమకున్న దానిలో కొంత ఇతరులకు సహాయం చేసే సేవా గుణమును అలవర్చుకోవాలని కనక వీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరమ్మ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కనకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 35 వేల రూపాయలు విలువచేసే 400 స్టీల్ ప్లేట్లను అదే పాఠశాలలో గణితం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగేంద్ర కుమార్ విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గౌరమ్మ చేతుల మీదుగా స్టీల్ ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దానగుణం చాలా గొప్పదని డబ్బులు ఉండగానే సరిపోదు అని సేవ చేసే మనసు ఉండాలని నాగేంద్ర కుమార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గణితం ఉపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ దృక్పథంతో పేద విద్యార్థులకు సేవ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది జ్ఞాన ప్రకాష్,శివశంకర్, రామాంజినే యులు,వెంకటేష్,రామ్, నాగరాజు,మీనాక్షి,ఈరన్న,రాజశేఖర్,దవళేశ్వరిలు పాల్గొన్నారు.

## వైస్ ఎస్ ఆర్ సి పి గృహ సారథి ముగతి సత్యరెడ్డి కుటుంబ నికి రు 5 ఐదు లక్షల రూపాయలు అందజేసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి బుట్టా రేణుక

### - కార్యకర్తలకు అండగా వుండే పార్టీ వైయస్ఆర్ సిపి పార్టీ



నందవరం,**తెలంగాణ ముచ్చట్లు :** నంద వరం మండల పరిధిలో ముగతి గ్రామానికి చెందిన వైయస్ఆర్ సిపి గృహ సారథి సత్య రెడ్డి సతీమణి సొమేశ్వరమ్మ, కుమారుడు హరికృష్ణ పార్టీ కార్యాలయం నందు వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బుట్టా రేణుక కి శాలువా కప్పి పోష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ ఆనాడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వైయస్ఆర్ సిపి వార్డు కన్వినర్/గృహ సారదుల శ్రేయస్సు కొరకు 5 లక్షల రూపాయల భీమాని కన్వినర్/గృహ సారదుల పేరున భీమా చెయ్యడం జరిగిందిని. అందులో భాగంగానే ముగతి గ్రామ వైయస్ఆర్ సిపి గృహ సారథి సత్య రెడ్డి అనారోగ్యంతోహా 26.02.2024 తేదిన మృతి చెందిన సత్య రెడ్డి కుటుంబ సభ్యుల ఖాతాలో 5 లక్షల రూపాయలు భీమా నగదు జమ కావడం జరిగిందని అందుకే సత్య రెడ్డి కి కుటుంబసభ్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి ధ్యవాదములు తెలిపారు అని ఆమె తెలియజేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక





## మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కడప వారి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం

కడప, **తెలంగాణ ముచ్చట్లు :** కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా పులివెందుల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు విద్యార్థినులకు బాలల న్యాయ చట్టం ,ఫోక్స్ చట్టము, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 తోపాటు పిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ,వాటి బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు కౌమార దశలో ఉన్న పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని సత్ప్రవర్తనతో మెలగాలని అప్పుడే మీరు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరుకోగలరని, తొదరపాటు నిర్ణయాలతో చక్కటి భవిషత్ ను కోల్పోకూడదు అని, మంచి చెడులు గ్రహిస్తూ అవగాహనతో నడుచుకున్నప్పుడే వారి ఉజ్వల భవిషత్తు కు బాటలు వేసిన వారు అవుతారని %×జణూ% ప్రాజెక్ట్ అధికారిని శ్రీమతి శ్రీలత మరియు లీగల్ ఆఫీసర్ శ్రీమతి సునీత తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ %ంబజూవతీజఅంశీతీ% శ్రీమతి నాగేశ్వరి మరియు పాఠశాల అధ్యాపకులు పాల్గొనడం జరిగినది

## ఏ వి ఆర్ లో ఘనంగా అబ్దుల్ అలీ జయంతి వేడుకలు



ఆళ్లగడ్డ, **తెలంగాణ ముచ్చట్లు :** బర్డ్ మ్యాన్ ఇండియా పద్మ విభూషణ్ గ్రహీత రాజ్యసభ సభ్యుడు సలీం మొయి జద్దిన్ అబ్దుల్ ఆలీ జయంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మ ఆళ్లగడ్డ నియోజవర్గం అధ్యక్షులు టి అమిర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డంలోని ఏవిఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తో కలిసి భారత దేశ మొదటి పక్షి శాస్త్రవేత్త డాక్టర్ సలీం అలీ చిత్రపటానికి పూలమాల అర్పించి డాక్టర్ సలీం అలీ అమర్ రహే, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు సందర్భంగా అమిర్ భాష మాట్లాడుతూ భారతీయ వన్యప్రాణుల పకృతి దృశ్యం మరియు భారతదేశంలోని పక్షుల జ్ఞానం మరియు ఆవాసాల గురించి భారతదేశ మొదటి పక్షి శాస్త్రవేత్త డాక్టర్ సలీం అలీ తన భార్య తెహిమినా వేగంతో పది సంవత్సరాలు భారతదేశ అంతట విస్తృత సర్వేలు చేసి బుక్ ఆఫ్ ఇండియన్ బర్డ్స్ రాసి 1941 వ సంవత్సరంలో ప్రపంచానికే అందించి భారతీయుల గుండెల్లో చిరస్మనీడిగా నిలిచిపోయాడు పర్యావరణాన్ని కాపాడుకోవడం పక్షులను కాపాడుకోవడం భారతీయుల ప్రతి ఒక్కరి బాధ్యత డాక్టర్ సలీం అలీ మార్గదర్శి వారి ఆశయాలకు ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన ఘనమైన నివాళి వారు ప్రభుత్వం నుండి పద్మ విభూషణ్ పద్మభూషణ్ కాకుండా ఎన్నో అవార్డులు బ్రిటిష్ వారు కూడా అవార్డు ఇచ్చి గౌరవించిన గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ సలీం అలీ మునయ్య కిషోర్ అమీర్ రవి అంజలి నిరోషా శివ పాపయ్య అబ్దుల్ రెహమాన్ విజయ్ కుమార్ ప్రేమ్ శ్రావణి శ్యామల పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ఉండి,: పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం ఉండి గ్రామం పెదపేట లోని ఎంపీపీ స్కూల్ ఆవరణంలో దాత చిట్టూరి శ్యాం సన్ తన భార్య చిట్టూరి ఇందిర జ్ఞాపకార్థం బొండు ఇసుక వేయించి ప్రహరీ నిర్మాణం కొరకు స్కూలు చుట్టూరు ఐరన్ ఫినిషింగ్ వేయించారు. ఈ సందర్భంగా స్కూల్ టీచర్ కలిదిండి బంగారం మాట్లాడుతూ విద్యార్థులు వర్షాలు వచ్చినప్పుడు మురుగునీటిలో రావలసి వస్తుందని దానికి మార్గం వేయించమని శ్యాం సన్ ను కోరగా గ్రౌండ్ మొత్తం బొండు ఇసుక వేసి ఫినిషింగ్ వేయడానికి అయ్యే ఖర్చు తానే భరిస్తానన్నారు.

# టార్చర్ చేశారు సర్..

## -జడ్జికి గాయాలు చూపించి వాపోయిన వర్రా రవీంద్రారెడ్డి!




కడప, **తెలంగాణ ముచ్చట్లు :** గత అర్ధరాత్రి దాటాక వర్రా రవీంద్రారెడ్డిని కడప ౹౹ ఏడీజేఎం ఎదుట హాజరు పరిచారు. విచారణ సందర్భంగా తనను పోలీసులు తీవ్రంగా కొట్టారని వర్రా పేర్కొన్నాడు. శుక్రవారం (అక్టోబర్ 8 ) నన్ను అరెస్టు చేసి ఎక్కడెక్కడో తిప్పి టార్చర్ చేశారు సర్ (తనకు అయిన గాయాలను జడ్జికి చూపించారు). వైఎస్ అవినాష్ రెడ్డి, ఆయన పీఏ ప్రోద్బలంతోనే షర్మిల, సునీతలపై పోస్టులు చేశానని చెప్పాలంటూ ఒత్తిడి చేశారు. అందుకు ఒప్పుకోకపోవడంతో టార్చర్ చేశారు సర్. మేం ఏది చెప్పినా 'యస్' అనాలని వీడియో రికార్డ్ చేశారు సర్" అంటూ జడ్జి ఎదుట వాపోయాడు వర్రా ఆ వివరాలన్నింటిని జడ్జి రికార్డు చేశారు. రవీంద్రారెడ్డికి జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో ఆయన్ని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. జడ్జి ఆదేశాల నేపథ్యంలో ఈ ఉదయం 10 గంటలకు క డప రిమ్స్‌లో వైద్య పరీక్షలకు తీసుకెళ్లనున్నారు. అనంతరం మళ్లీ కడప జైలుకు తరలించారు. వర్రా రవీంద్రారెడ్డి ఎక్కడికి పారిపోలేదు. పోలీసుల సూచన మేరకు హైదరాబాద్ వెళ్లారు. శుక్రవారం ఆయన్ని అదుపులోకి తీసుకుని టార్చర్ చేశారు. కర్నూలు టోల్ ప్లాజా సమీపంలో కళ్లకు గంతలు కట్టి వేధించారు. అరికాళ్లపై రాడ్లతో చితకబాదారు. మార్కాపురం తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేశారు. ఆయన మోకాలికి తీవ్ర గాయాలయ్యాయి" -సాక్షితో రవీంద్రారెడ్డి తరఫు అడ్వొకేట్ ఓబుల్‌రెడ్డి.

## కూటమి పాలనలో సూపర్ 6 పథకాలు సూపర్ ఫ్లాప్



కడప జిల్లాలో....వేంపల్లి. టౌన్ రిపోర్టర్ : కూటమి ప్రభుత్వం యువతను,మహిళలను నమ్మించి మోసగించింది. జగన్ పార్టీ అధికార పార్టీ కి పనికి రాదు,ప్రతిపక్ష పార్టీకి పనికి రాదు. ఇంటింటా సౌభాగ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం. డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి. రాష్ట్రం లో కూటమి పాలనలో సూపర్ 6 పథకాలు సూపర్ ఫ్లాప్ అయ్యాయి. సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో తేలిపోయింది. కొన్ని పథకాలకు బడ్జెట్ లో కేటాయింపులు లేవు. మరి కొన్నింటికి అరకొర కేటాయింపులు. యువతను నమ్మించి మోసగించింది. నిరుద్యోగ భృతి క్రింద కేటాయింపులు లేవు. యువజన,పర్యాటక,సాంస్కృతిక శాఖకు నామ మాత్రపు కేటాయింపు రు 322 కోట్లు .కూటమి ప్రభుత్వం యువత క్రోధాగ్నికి గురికాక తప్పదు. కూటమి ప్రభుత్వం మహిళలను కూడా నమ్మించి మోసగించింది. మహా లక్ష్మి పథకం క్రింద కేటాయింపులు లేవు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పై స్పష్టత లేదు. తల్లికి వందనం పథకం క్రింద ఏడాదికి రు 12,600 కోట్లు కావలసి వుండగా,రు 5387 కోట్లు మాత్రమే కేటాయించారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుకు రు 10,717 కోట్లు అవసరం కాగా కేటాయింపు రు 4,500 కోట్లు మాత్రమే. విద్యా దీవెన,వసతి దీవెన పథకాల ఊసే లేదు. అప్పుల్లో మాత్రం ఆల్ టైమ్‌రికార్డు. 2024- 25 ఆర్థిక సంవత్సరం లో చేయబోయే అప్పు రు 91,443 కోట్లు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసగించింది. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు గా తయారయింది. వైకాపా పార్టీ కప్పుకోను చాలదు, కట్టుకోను చాలదు అన్నట్లు తయారయింది. అధికార పార్టీకి పనికిరాదు,ప్రతిపక్ష పార్టీకి పనికి రాదు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే,ఇంటింటా సౌభాగ్యం వెల్లివిరియాలంటే ఒక్క కాంగ్రెసు తోనే సాధ్యం.

## రైతన్నలకు వరప్రదాయని సేంద్రియ ఎరువులు

### - సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలపై అవగాహన సదస్సు
### - ఏరియా సేల్స్ మేనేజర్ నరసింహారావు , సేల్స్ మేనేజర్ రవీంద్రబాబు



ఆళ్లగడ్డ, **తెలంగాణ ముచ్చట్లు :** సేంద్రియ ఎరువులు తద్వారా వాటి ప్రయోజనాలపై రైతన్నలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మంగళవారం పల్నాడు జిల్లా వినుకొండ మండలం నీళ్ల గంగవరం గ్రామంలో రైతు సోదరులకు షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ అసిస్టెంట్ ఏరియా సేల్స్ మేనేజర్ నరసింహారావు సేల్స్ ఆఫీసర్, రవీంద్రబాబు, మార్కెటింగ్ ఇన్చార్జి బిల్లా నవీన్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో వారు రైతులతో మాట్లాడుతూరైతులు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతంగా తయారవ్వటమే కాక పంటలఅధిక దిగుబడి పేరిగి రైతన్నలు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకుగత14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూక్ష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు.



## కడప నగరంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం

కడప, **తెలంగాణ ముచ్చట్లు :** టిడిపి కక్ష్య సాధింపు ప్రభుత్వం. సోషల్ మీడియా పేరిట వైసిపి కార్యకర్తల పై అక్రమ కేసులు. అసంబ్లీ కి జగన్ ను రమ్మని అవమాన పరచాలని చూస్తున్నారు. జగన్ కు ప్రతిపక్ష నాయకుని హెూదా ఇవ్వాలి. వర్ర రవీంద్రారెడ్డి ని అరెస్ట్ చేసి ఎంపీ పేరు చెప్పాలని ఒత్తిడి తెస్తున్నారు. షర్మిల కు హీరో ప్రభాస్ కు అక్రమ సంబంధం ఉందని సోషల్ మీడియా లో ట్రోల్ చేసారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. వర్ర రవీంద్ర రెడ్డి పై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా పేరిట వైసిపి కార్యకర్తల పై కేసులు బనాయించిన టిడిపి ప్రభుత్వం. మళ్లి జగన్ ప్రభుత్వం రావడం ఖాయం ... టిడిపి ప్రభుత్వం కక్ష్య సాధింపులు గుర్తుకు పెట్టుకుంటాము.

## పంటల సస్యరక్షణ పద్ధతులు పాటించండి



ఆళ్లగడ్డ,**తెలంగాణ ముచ్చట్లు :** పంటల సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే మరియు సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడితే రైతన్నలకు అధిక దిగుబడి సాధించేందుకు సాధ్యమవుతుందని షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ పడాల సుధీర్, బొత్స శంకర్ తదితరులు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాలో రాజం నరసన్నపేట మండలాల పరిధిలోని గ్రామాల్లో రైతు సోదరులకు సేంద్రియ ఎరులపై అవగాహన సదస్సునిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకుగత14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన ల్యాండ్ మైన్, టైజన్, గార్డియన్,వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూక్ష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు. మంగళవరం వివిధ గ్రామలాల్లో రాజాం మరియు నరసన్నపేట , చీపురుపల్లి మండలం వ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు మొక్కజొన్న,వరి, కురగాయల పంటలపై వచ్చేచీడపీడల గురించి వివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో రీజినల్ మేనేజర్ శ్రీనివాసు రావు సర్ , అశిసేటెంట్ సేల్స్ మేనేజర్ పడాల సుధీర్ సర్ , సేల్స్ ఆఫీసర్ బొత్స శంకర్ సర్ , సేల్స్ ఆఫీసర్ గణేష్ సర్ , డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బీ పవన్ కుమార్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెమెరామెన్ జార్జ్ మృతి పట్ల సమాచార శాఖ సంతాపం

నెల్లూరు, **తెలంగాణ ముచ్చట్లు :** టీవీ9 వీడియో జర్నలిస్ట్ జార్జి మృతి పట్ల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వీడియో జర్నలిస్టుగా జార్జి సేవలు అభినందనీయమని, అనారోగ్యంతో పోరాడుతూ కూడా చివరి వరకు సమర్ధవంతంగా విధులు నిర్వహించడం జార్జి అంకితభావానికి నిదర్శమని ఆయన అన్నారు. జార్జి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని....వారి కుటుంబ సభ్యులకు కొండంత మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ జిల్లా సమాచార శాఖ తరఫున ప్రగాఢ సానుభూతిని ఆయన వ్యక్తపరిచారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక

# అన్న క్యాంటీన్‌లలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోండి

## - విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, **తెలంగాణ ముచ్చట్లు :** విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్న క్యాంటీన్లలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్లతో మంగళవారం ఉదయం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 11 అన్న క్యాంటీన్ లకు గాను 11 నోడల్ ఆఫీసర్లను నియమించగా, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు 11 వార్డ్ వెల్ఫేర్ / ఏమినిటీస్ సెక్రెటరీలను, మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మరో 11 వార్డ్ వెల్ఫేర్ / ఏమినిటీస్ సెక్రటరీలను అన్న క్యాంటీన్ల నిర్వహణ, పర్యవేక్షణకు గాను నియమించగా, వారితో టెలికాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో ఉన్న 11 అన్న క్యాంటీన్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నోడల్ ఆఫీసర్లు చూసుకోవాలని, ప్రతిరోజు మూడు పూట్ల ఇచ్చే టోకెన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, కిచెన్ లో పరిశుభ్రత, భోజనంలో నాణ్యత, త్రాగునీటి సరఫరా, వాడుక నీరు సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రిజెక్ట్ చేయబడిన అడ్మిషన్లు కన్ఫామ్ చేయమని ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ డైరెక్టర్‌కి పిటిఎల్‌యఫ్ యన్.టి.ఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు వినతి



గుంటూరు,**తెలంగాణ ముచ్చట్లు :** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం డైరెక్టర్, గుంటూరు కార్యాలయ అధికారికి ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు విన్నతి పత్రాన్ని ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్ 2024-25 సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల విషయంలో సమయానుకూలం దాటడంతో తిరస్కరించిన అడ్మిషన్లు మరియు రిజిస్ట్రేషన్ అయిన అడ్మిషన్లు ఎక్కువ మొత్తంలో ప్రతి జిల్లా నుంచి ఉండటం మూలంగా,విద్యార్థుల యొక్క భవిష్యత్తును ఆలోచించి వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి,అడ్మిషన్ ఫీజు కట్టుకోవడానికి అవకాశం కొనసాగించేలా వెంటనే స్పందించి అనుమతించాలని ఆయన సంబంధించిన అధికారికి వినతి పత్రాన్ని సమర్పించారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర కీలకం

## - జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా

ఎన్‌టీఆర్ జిల్లా, **నవంబర్ 12 :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, మెరుగైన ప్రపంచ నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర కీలకమని, సహకార వారోత్సవాల విజయవంతం సంఘాల బలోపేతానికి దోహదపడుతుందని ఈనెల14వ తేదీ నుండి నిర్వహిం చనున్న సహకారవారోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేయా లని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు సంబంధించిన ప్రచార గోడ పత్రికను ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ డా. నిధిమీనా మంగళవారం నగరంలోని ఆమె ఛాంబర్‌లో ఆవిష్కరించారు. అనంతరం డా. నిధి మీనా మాట్లాడుతూ సుస్థర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సహకార సంఘాలు ఎంతో దోహదపడతా యన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకార్ సే సమృద్ధి యోజన ద్వారా ఇప్పటికే పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి జన ఔషధి ద్వారా జిల్లాలో ఐదు జనరిక్ మందుల కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. మూడు పెట్రోల్ బంకుల నిర్వహణను సహకార సంఘాలకు అప్పగించడంతో పాటు గిడ్డంగుల నిర్వహణ జరిగిందన్నారు.

# శృంగవృక్షం గ్రామంలోని శ్రీ ఉమా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



పాలకోడేరు, **తెలంగాణ ముచ్చట్లు :** పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఉమా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాలలో భాగంగా రెండవ కార్తీక సోమవారం కావడంతో తెల్లవారు జాము నుండి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి పణికిషోర్ తెలిపారు.

# కోటి 30 లక్షల రూపాయలతో గ్రామములో ఇంటర్నల్ సిసి రోడ్ల పనులను ప్రారంభించిన కలిదిండి గ్రామ సర్పంచ్ మసిముక్కు మారుతి ప్రసన్న





కలిదిండి, **తెలంగాణ ముచ్చట్లు :** కలిదిండి అభివృద్ధికై కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రాంట్ క్రింద కోటి 30 లక్షల రూపాయలతో గ్రామములో ఇంటర్నల్ సిసి రోడ్ల పనులను కలిదిండి సర్పంచ్ మసిముక్కు మారుతి ప్రసన్న ప్రారంభించారు. సర్పంచ్ మసిముక్కు మారుతి ప్రసన్న , పంచాయతీ కార్యదర్శి రావెళ్ల ఉదయ్ కుమార్ ఇరువురు మీడియాతో మాట్లాడుతూ,గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామ సర్పంచిగా ఎన్నికై కలిదిండి గ్రామ అభివృద్ధికై మా గ్రామ పంచాయతీ పాలకవర్గం , గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు , అధికారుల సహాయ సహకారాలతో గ్రామంలో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడానికి ప్రభుత్వం గ్రాంట్ , పంచాయితీ గ్రాంట్ సహాయంతో అభివృద్ధి పరచడమైనదని ఆమె అన్నారు .అలాగే త్రాగునీరు సమస్యకై రెండు మైక్రో ఫిల్టర్ల నిర్మాణం 13 లక్షలతో నిర్మించడమైనదని ,మిలటరీ పేట లో ఇంటర్నల్ సిసి రోడ్ల నిర్మాణానికి 25 లక్షలు ఖర్చయిందని , కోట కలిదిండిలో ఇంటర్నల్ సిసి రోడ్ల నిర్మాణానికి 50 లక్షలు ఖర్చు అయిందని, ఇందిరా కాలనీలో ఇంటర్నల్ సిసి రోడ్ల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఖర్చయిందని , అలాగే పేట కలిదిండి ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంగన్వాడి వరకు సిసి డ్రైన్ల నిర్మాణానికి 24 లక్షలు ఖర్చు అయిందని , కోట కలిదిండి బస్టాండ్ నుండి ఎం. మాధవరావు ఇంటి వరకు సిసి డ్రైన్ నిర్మాణానికి 30 లక్షల రూపాయలతో ఖర్చుఅయిందని ఆమె అన్నారు. పంచాయతీ కార్యదర్శి రావెళ్ల ఉదయ్ కుమార్ , ఎం .వెంకటేశ్వరరావు , పంచాయతీ కార్యాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# పట్టు వస్త్రాలను సమర్పించిన రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర





మచిలీపట్నం,**తెలంగాణ ముచ్చట్లు :** మచిలీపట్నం నగరంలో వేంచేసి ఉన్న శ్రీ పాండురంగ స్వామి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మంత్రివర్యులు కుటుంబ సమేతంగా నగరంలోని శ్రీ పాండురంగ స్వామి దేవస్థానానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం వారు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వేద పండితులు, నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికారు. తదనంతరం మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ భక్త నరసింహం 1929లో స్వామి వారిని స్వయంభుగా ఆనాడు ప్రతిష్టించారన్నారు. అందరి సమక్షంలో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగిందన్నారు. అప్పటి నుండి నిత్యము స్వామి వారి పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ పాండురంగ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 11వ తేదీన గణపతి పూజతో ప్రారంభమయ్యాయని ఈనెల 15వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. పండరీపురం తర్వాత అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవాలయం మచిలీపట్నంలో ఉండడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలోని నలుమూలల నుండే కాక దేశంలోని నలుమూలల నుండి కూడా భక్తులు మచిలీపట్నం విచ్చేస్తుంటారన్నారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో శుద్ధ ఏకాదశి నాడు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. ఈ ప్రాశస్త్యాన్ని మరింత పెంచాలని అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు. కార్తీక పౌర్ణమి సముద్ర స్థానానికి అనేక ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారన్నారు. 2014 సంవత్సరానికి ముందు దాదాపు 40 సంవత్సరాల కిందట రథోత్సవాన్ని నిలిపివేశారని తెలుసుకొని అందరి సహకారంతో 2014లో రథోత్సవాన్ని పునః ప్రారంభించుకున్నామన్నారు. అప్పటినుండి నిరంతరం రథోత్సవం కొనసాగుతోందన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా ఈ నెల 13 వ తేదీన స్వామి వారి రథోత్సవం జరుగుతుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యము, మంచినీరు, విద్యుత్తు ఏర్పాట్లు చేశామని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించామన్నారు. అలాగే కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్షలాదిమంది భక్తులు ఇక్కడకు వస్తారని వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారి, జిల్లా సంయుక్త కలెక్టర్ కు సూచించామన్నారు. అధికారులందరూ ఆ పనులు చేపట్టడం జరిగిందని, వారంతా ఆ పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తొలి బడ్జెట్ లోనే సూపర్ సిక్స్ అమలు - గన్నే ప్రసాద్ (అన్నా)



విజయవాడ,**తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర పునర్నిర్మాణము, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం సమాధానాలు చెప్పలేకే అసెంబ్లీ సమావేశాలను ఎగ్గొట్టిన జగన్. రాష్ట్ర ఇండస్ట్రియల్ పాలసీలతో టాటా పవర్, టి.సి.యస్, మిట్టల్ స్టీల్,రిలయన్స్ బయోగ్యాస్ భారీ పెట్టుబడులు వ్యక్తి ప్రయోజనాల కోసం సాగించిన జగన్ విధ్వంసక పాలనతో ఆగిన రాష్ట్ర అభివృద్ధిని సి.యం.చంద్రబాబు అనుభవంతో గాడిన పెట్టే దిశగా తొలి బడ్జెట్ లోనే అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు సమప్రాధాన్యం ఇచ్చేలా ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి విలేకరుల సమావేశంలో గన్నే ప్రసాద్ (అన్నా) అన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ ఇచ్చిన హామీల మేరకు ఫించన్లు పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలు చేసి, ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్ లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు నిధులు కెటాయించారని, ఉచిత బస్సు, మహిళలకు నెలకు 1500 రూ హామీలను ప్రభుత్వం త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వము ప్రకటించిన ఇండస్ట్రియల్ పాలసీలతో టాటా పవర్, టి.సి.యస్, ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్, రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ పరిశ్రమలు ఏర్పాటుతో ఉద్యోగవకాశాలతో పాటు సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. పారిపోవడం జగన్ రెడ్డికి అలవాటే, చదువుకోమంటే కాలేజీ నుండి, సమైక్యాంధ్ర ఉద్యమంలో పార్లమెంటు నుంచి, మైక్ ఇవ్వలేదంటూ అసెంబ్లీ నుండి, ట్రాఫిక్ జామ్ అవుతుందంటూ కోర్టులకు ఎగ్గొట్టిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డి దని ఎద్దేవ చేశారు.

# సినిమా న్యూస్



# ఐదు ప్రశ్నలతో 'కంగువ' రెండవ భాగం!



సూర్య కథానాయకుడిగా శివ దర్శకత్వంలో తెరకెక్కిన కంగువ మరో మూడు రోజుల్లో ప్రేక్షకుల ముందుకొస్తుంది. సూర్య కెరీర్ లో తొలి పాన్ ఇండియా సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు..యూనిట్ ప్రచారంతో అంచనాలు పీక్స్ కి చేరాయి. సూర్య నట విశ్వరూపం ప్రేక్షకులు చూడ బోతున్నారు. అయితే ఈ సినిమా రెండవ భాగం కూడా ఉందని తొలి నుంచి ప్రచారం జరుగుతోంది. మేకర్స్ నుంచి కూడా బలంగా వినిపిస్తుంది.అయితే తాజాగా ఈ విషయాన్ని దర్శకుడు శివ కన్ఫమ్ చేసారు. ఆ సంగతేంటో ఆయన మాటల్లోనే... కంగువకి రెండవ భాగం కూడా ఉంటుంది. అందరూ ఆశ్చర్యపోయేలా ఓ అతిథి పాత్ర రెండో భాగం కథకి ప్రారంభాన్నిస్తుంది. ఆ అతిథి పాత్ర ఎవరు చేసారు? అన్నది తెరపైనే చూడాలి. ఈ కథ చివర్లో ఐదు ప్రశ్నలు ఉదయిస్తాయి. వాటికి జవాబుగా రెండవ భాగం ఉంటుంది. ఇలాంటి కథ ప్రపంచాన్ని ఊహించి పేపరుపై రాసుకోవడం సులవే. కానీ అదే తరహాలో తెరపైకి తీసుకురావడం అన్నది చిన్న పనికాదు. నా బృందం ఎంతో గొప్ప సహకారం అందించింది కాబట్టే సాధ్యమైంది. ఈసినిమా కోసం నేను మళ్లీ కొత్తగా చదవడం మొదలు పెట్టాను. సాంకేతిక పరమైన ఎన్నో విషయాలు తెలుసుకుని ఆ తర్వాత రంగంలోకి దిగాం.

# చూపు తిప్పనివ్వని అందాల పాయల్



తెలుగు ప్రేక్షకులకు 'ఆర్ఎక్స్ 100' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్ ఆ తర్వాత టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా మారింది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. కేవలం హీరోయిన్‌గానే కాకుండా తనకు వచ్చిన ప్రతి ఆఫర్‌ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా ఐటెం సాంగ్స్‌లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు తన పాపులారిటీని పెంచుకునే ప్రయత్నం చేసింది. సినిమాల్లో ఈ అమ్మడు బిజీ బిజీగా నటించడం మాత్రమే కాకుండా పలు సినిమాలతో మంచి నటిగా పేరు సొంతం చేసుకుంది, అలాగే కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. పాయల్ రాజ్‌పూత్ చివరగా గత ఏడాది మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఆ సినిమాలో పాయల్ నటన అవార్డ్ విన్నింగ్ లెవల్‌లో ఉందని విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. ఆ తర్వాత రక్షణ అనే సినిమాతో వచ్చినప్పటికీ పెద్దగా మెప్పించలేదు. ఈ ఏడాది ఒకే సినిమాకు పరిమితం అయిన పాయల్ వచ్చే ఏడాది తన నుంచి మూడు నాలుగు సినిమాలు వస్తాయని ఇటీవల ఒక చిట్‌చాట్ లో చెప్పుకొచ్చింది. త్వరలోనే సినిమాకు సంబంధించిన షూటింగ్స్‌ను ముగించాలని భావిస్తున్నట్లుగా పేర్కొంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా పాయల్ రాజ్‌పూత్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం జరుగుతోంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెట్టింట అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకర్షించింది. క్లీ వేజ్ షో తో పాటు టాప్ యాంగిల్ ఫోటోను షేర్ చేసిన పాయల్ రాజ్ పూత్ కన్నుల విందు చేసింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట గతంలో పాయల్ ఎన్నో స్కిన్ షో ఫోటోలు షేర్ చేసింది. అయితే ఈ ఫోటో చాలా స్పెషల్‌గా అందంగా ఉందని ఆమె ఫ్యాన్స్ తో పాటు పలువురు కామెంట్స్ చేస్తూ లైక్ షేర్ చేస్తూ ఉన్నారు. 2017లో పంజాబీ మూవీ తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన పాయల్ రాజ్ పూత్ తదుపరి సంవత్సరం వీరే కి వెడ్డింగ్ సినిమాతో హిందీ ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. తెలుగులో 2018లో ఆర్ఎక్స్ 100 సినిమాతో అడుగు పెట్టింది. ఆసినిమా తర్వాత పాయల్ రాజ్ పూత్ వెంకీ మామ, డిస్కో రాజా, ఆర్‌డీఎక్స్ లవ్, మంగళవారం ఇలా పలు సినిమాల్లో నటించింది. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు ఐటెం సాంగ్స్‌లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది.

# ఎల్లో చీర కట్టులో 'మట్కా' బ్యూటీ కన్నుల విందు



ఫెమినా మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018 కిరీటాన్ని సొంతం చేసుకుని సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. 2021లో తెలుగు సినిమా 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' తో టాలీవుడ్‌కి పరిచయం అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా నటించే అవకాశాలు దక్కించుకుంది. ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబో మూవీ 'గుంటూరు కారం' లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా చేసినప్పటికీ మంచి గుర్తింపు దక్కిందని మీనాక్షి చౌదరి ఆనందం వ్యక్తం చేసింది. తాజాగా దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన 'లక్కీ భాస్కర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన మీనాక్షి చౌదరికి పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయం దక్కింది. ఈ అమ్మడు నటించిన మట్కా సినిమా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెగా హీరో వరుణ్ తేజ్, కరుణ కుమార్ కాంబోలో రూపొందిన మట్కా సినిమాలో మీనాక్షి చౌదరి లుక్ తో పాటు, పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని, కీలకంగా ఉంటుందని సమాచారం అందుతోంది. లక్కీ భాస్కర్‌తో సక్సెస్ జోరు మీదున్న మీనాక్షికి మట్కా సినిమా సైతం విజయాన్ని తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. మట్కా సినిమా విడుదల అయిన వెంటనే మీనాక్షి చౌదరి 'మెకానిక్ రాకీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. విశ్వక్ సేన్ హీరోగా నటించిన మెకానిక్ రాకీ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో హీరోయిన్‌గా నటించిన మీనాక్షి చౌదరి మరోసారి హిట్ కొట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మొత్తానికి సినిమాలతో బిజీ బిజీగా ఉన్న మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలోనూ మంచి ఫోటోలను షేర్ చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీకి వచ్చి కొంత కాలమే అయినా అప్పుడే రెండు మిలియన్‌ల ఫాలోవర్స్ కి చేరువైంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఎల్లో చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. నడుము అందం చూపిస్తూ చాలా పద్దతిగా మీనాక్షి చౌదరి కనిపిస్తూ ఉన్నా నెట్టింట వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో ఈ ఫోటోలకు పెద్ద ఎత్తున లైక్స్ మరియు షేర్స్ దక్కుతున్నాయి. షేర్ చేసిన గంట వ్యవధిలోనే లక్షకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకున్న ఈ ఫోటోలు కన్నుల విందుగా ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి. రాబోయే కాలంలో స్టార్ హీరోలకు మీనాక్షి చౌదరి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# హాస్పిటల్ బెడ్ మీద హీరోయిన్.. ఫ్యాన్స్ షాక్..!






తెలుగు అమ్మాయిగా తనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వాడుకుంటూ తన ప్రతిభ చాటుతున్న కథానాయిక పూజిత పొన్నాడ రంగస్థలం లో ఆది పినిశెట్టికి జతగా కనిపించిన కొద్దిసేపైనా ప్రేక్షకులను మెప్పించింది. ఆ టైంలోనే సోలోగా కొన్ని సినిమాలు చేసిన అమ్మడు ఆ తర్వాత చిన్న చిన్న రోల్స్ కూడా చేస్తూ వచ్చింది. ఐతే ఈమధ్య ఎక్కువగా సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో ప్రేక్షకులను అలరిస్తున్న పూజిత పొన్నాడ తన సోషల్ మీడియా స్టేటస్ లో ఈసారి ఇండియా తనకు ఇలా వెల్కం చెప్పింది అంటూ హాస్పిటల్ బెడ్ మీద క్యాన్లా పెట్టిన ఫోటోని షేర్ చేసింది. పూజిత స్టేటస్ చూసిన ఫాలోవర్స్ అంతా కూడా హీరోయిన్ ఏమైందో అని కంగారు పడుతున్నారు.


EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in